# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 344 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.15.04.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబాసాహెబ్, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి శుభాకాంక్షలు

# ఎస్ సి వర్గీకరణ రిజర్వేషన్ చట్టం అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**


డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కాస్ట్ ( ఎస్ సి) వర్గీకరణ రిజర్వేషన్ చట్టం 2025ను అధికారికంగా అమలు చేసింది. ఈ చట్టం ద్వారా రాష్ట్రంలోని 56 ఎస్సీ జాతులను మూడుగా వర్గీకరించి, ఉపజాతుల మధ్య న్యాయంగా లబ్ధిదారుల పంపిణీ జరగేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విధంగా ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేసిన దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.



# మార్క్ శంకర్ పేరుమీద అన్నదానం








**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొడుకు మార్క్ శంకర్ సింగపూర్లో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన సంగతి తెలిసిందే. కుమారుడు ప్రమాదం నుంచి బయటపడటంతో పవన్ భార్య అన్నా లెజినోవా ఇవాళ తిరుమల శ్రీవారిని దర్శించుకొని మొక్కు తీర్చుకున్నారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో కుమారుడు మార్క్ శంకర్ పేరు మీద అన్నదానం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం భోజనానికి రూ. 17 లక్షలు విరాళంగా అందజేశారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్‌కు మంత్రి లోకేష్ నివాళులు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**

భారతీయ సమాజానికి అంబేద్కర్ సూచించిన మార్గం. ఎప్పటికీ ఆదర్శప్రాయం- మంత్రి నారా లోకేష్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా సంక్షేమం లక్ష్యంగా.. కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది-నారా లోకేష్






# కెసిఆర్ ముందుచూపు వల్లే తెలంగాణ ఏర్పడింది: మాజీ మంత్రి కేటీఆర్


### ఆయన ముందు చూపుతో రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ ఏర్పాటు అయ్యింది

### పంజాగుట్టలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కేటీఆర్?

### మాజీ మంత్రి కేటీఆర్ ఇంట్రెస్టింగ్ కామెంట్?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**

మాజీ మంత్రి కేటీఆర్ పంజాగుట్ట లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రులు మహమూద్ అలీ, కొప్పుల ఈశ్వర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, మేయర్ గద్వాల విజయ లక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్ పంజాగుట్ట సర్కిల్?కి అంబేడ్కర్ పేరు పెట్టేలా కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ ఏర్పడిందన్నారు. ఆ మహనీయుడి భారీ విగ్రహాన్ని ఆయన జయంతి రోజునే ఆవిష్కరించుకోవ టం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. సచివాలయానికి అంబే ద్కర్ పేరుపెట్టిన ఘనత కేసీఆర్కె దక్కిందన్న మాజీ మంత్రి తారకరామారావు.. పార్లమెంట్?కి సైతం అంబేద్కర్ పేరు పెట్టేలా ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నాయకత్వం లో భారత దేశంలోనే అతిపెద్దదైన అంబేడ్కర్ విగ్రహాన్ని మన ఖైరతాబాద్ నియోజక వర్గంలోనే ఏర్పాటు చేయడం చాలా గర్వకారణంగా ఉంది. 125 ఫీట్ల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున రాష్ట్ర సచివాలయంలో కూర్చున్న వారికి రాబోయే దశాబ్దాలు, శతాబ్దాల పాటు దిశానిర్దేశం చేసే విధంగా అక్కడ అద్భుతమైన విగ్రహాన్ని నెలకొల్పాము. అంబేడ్కర్ ప్రవచించిన విధంగా



'బోధించు, సమీకరించు, పోరాడు' అనే దానిని ఒంటపట్టించుకొని లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ అడుగడుగునా తెలంగాణ రాష్ట్ర ఆవిశ్య కత వివరిస్తూ, బోధిస్తూ.. ఎక్కడైనా తెలంగాణ ప్రయోజనాలకు అన్యాయం జరిగినా పోరాడుతూ.. అంబేడ్కర్ చూపిన బాటలో నడవాలి. ఆయన రాసిన ఆర్టికల్-3 వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది, అన్నారు.

# నేటి నుంచి అమల్లోకి ఎస్. సి వర్గీకరణ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**

ఉదయం 11 గంటలకు భేటీకానున్న కేబినెట్ సబ్‌కమిటీ ఎస్సీ వర్గీకరణ జీవోను విడుదల చేయనున్న సబ్ కమిటీ జీవో తొలి కాపీ సీఎం రేవంత్‌కు ఇవ్వనున్న కమిటీ మూడు గ్రూపులుగా వర్గీకరణ..15 శాతం రిజర్వేషన్లు మొదటి గ్రూప్‌లో ఉన్నవారికి ఒకశాతం వర్తింపు రెండో గ్రూప్‌లో ఉన్నవారికి 9 శాతం రిజర్వేషన్లు మూడో గ్రూప్‌లో ఉన్నవారికి 5 శాతం వర్తింపు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న పవన్ సతీమణి అన్నాలెజినోవా





**తిరుమల నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**

వేకువజామున శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్న అన్నాలెజినోవా. వైకుంఠం క్యూకాంప్లెక్స్ వద్ద స్వాగతం పలికిన టీటీడీ అధికారులు. ఆలయంలో శ్రీవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించిన అన్నాలెజినోవా.దర్శన అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేసిన అధికారులు.

# అమరావతి రేపు ఏపీ కేబినెట్ సమావేశం.



**అమరావతి నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**

రేపు ఉదయం 11 గంటలకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ. కీలక అజెండాలపై చర్చించి ఆమోదం తెలపనున్న ఏపీ కేబినెట్. సీఆర్డీఏ 46 అథారిటీలో ఆమోదించిన వాటికి ఆమోదం తెలపనున్న కేబినెట్.

# రాజకీయాల్లోకి ప్రియాంక భర్త రాబర్ట్ వాద్రా

న్యూఢిల్లీ :**నివాస్ న్యూస్ ప్రతినిధి** ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్‌నేత ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్నట్లు వెల్లడించారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలోనే ఆయన పొలిటికల్ ఎంట్రీ ఉండనున్నట్లు ఊహాగానాలు ఊపందుకన్నాయి. అయితే తాను లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనని, భవిష్యత్తులో పోటీ చేసే అవకాశం ఉందని రాబర్ట్ స్పష్టం చేశారు. తాజాగా ఆయన సోమవారం మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజకీయాల్లో రానున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'గాంధీ కుటుంబంలో సభ్యుడిని కాబట్టే.. నాకు రాజకీయాలతో అనుబంధం ఉంది. కానీ గత కొన్ని సంవత్సరాలుగా చాలా పార్టీలు నా పేరును ఉపయోగించుకున్నాయి. ఎన్నికలు జరిగిన ప్రతిసారీ వారు నా పేరును ప్రస్తావిస్తారు. నన్ను రాజకీయాల్లోకి లాగుతారు. రాజకీయ వేట ప్రతీకార చర్యగా భావించబడుతుందని ఆయన అన్నారు.నా భార్య ప్రియాంక, బావమరిది రాహుల్ గాంధీల నుంచి నేను నేర్చుకోవాలనుకుంటున్నాను. వారు పార్లమెంటు చర్చల్లో యాక్టివ్‌గా పాల్గొంటున్నారు.

# తెలంగాణ భూభారతి పోర్టల్ ప్రారంభం

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

ఏప్రిల్ 14 హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'భూభారతి' పోర్టల్ ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి ఈ పోర్టల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ప్రయోగాత్మకంగా 4 మండలాల్లో ఈ పోర్టల్‌ను అమలు చేయనున్నారు.హౌమద్దూరు (నారాయణపేట జిల్లా), లింగంపేట (కామారెడ్డి), వెంకటాపూర్ (ములుగు), నేలకొండపల్లి (ఖమ్మం) మండలాలను




ఎంపిక చేశారు. జూన్ 2 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు స్వీకరించి, తగు మార్పులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఎప్పటికప్పుడు పోర్టల్‌ను అప్‌డేట్ చేయనున్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్



నివాస్ న్యూస్ ప్రతినిధి

వాకిటి మధు నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ముడుమాల్ గ్రామం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల ముడుమాల యందు ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించి వారి సేవలను కొనియాడారు, భారత దేశంలో అణగారిన వర్గాల అభ్యుదయానికి నిలువెత్తు నిదర్శనం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వారి జీవిత చరిత్ర విద్యార్థులు చదువుకొని సమసమాజ నిర్మాణం కోసం, విద్యాభివృద్ధి కోసం, దేశం కోసం పాటుపడాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు మరియు విద్యార్థులకు చాక్లెట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# పటాన్ చెరు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



పటాన్ చెరు: ఏప్రిల్ 14 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పటాన్ చెరు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు సత్తన్న పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టుకుమార్ యాదవ్ ఎస్సి.ఆర్.పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రారం శంకర్ నవభారత్ నిర్మాన్ యువసేన అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ లు మాట్లడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకోసం అందరూ కృషి చేయాలని రాజ్యాంగ ఫలాలు అందరికి అందాలని రాజ్యాధికారం దిశగా బి.సి.ఎస్సి.ఎస్టీలు మైనార్టీలు ఐక్యంగా పోరాడాలని ఓటు అనే ఆయుదాన్ని అమ్ముకోకుండా సరైన వ్యక్తులను ఎన్నుకొని అభివృద్ధి పథంలో నడవాలని వారు ఆకాంక్షించడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ ల నాయకులు ప్రజాకుల సంఘాల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# డా బిఆర్ అంబేద్కర్ కి పూలమాల వేసి. నివాళులర్పించిన సిపిఎం పార్టీ నాయకులు



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.మాగనూర్ మండలం అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చడమే అంబేద్కర్ నిజమైన వారసులు అనేక కులాలతో, వివక్షతలతో అంటరానితనంతో నిండి ఉన్న భారతదేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే కుల వ్యవస్థ పోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన విజీవితాంతం పోరాడారని సామాజిక రుగ్మతలపై తిరుగుబాటు చేశారని.సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుంజనూరు ఆంజనేయులు సీనియర్ నాయకులు భరత్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు కొనసాగించడమే అంబేద్కర్ కు నిజమైనా వారసులు అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా మాగనూరు కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం కు సోమవారం రోజు పూలమాలవేసి నివాళులర్పించారు భారతదేశ అభివృద్ధికి నోచుకోకపోవడం కుల వ్యవస్థనే కారణమని కుల వ్యవస్థను నిర్మూలించేందుకు నడుం బిగించిన అంబేద్కర్ కు అనేక అవమానాలకు చీదరింపులకు గురయ్యారని అన్నారు కార్మిక వర్గం ఐక్యతకు కులం ఆటంకంగా ఉన్నదని కులాని నిర్మూలించిన నాడే కార్మిక వర్గానికి ఐక్యత కలుగుతుందని తెలిపిన సామాజిక వైతాళికుడని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సగరం ఆంజనేయులు కెవిపిఎస్ మండల బ్యాగరీ నరసింహులు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే. నర్సింలు జి నరేష్ బి రాఘవేంద్ర , మంగలి అశోక్ .ఎస్ ఆఫ్ ఐ జిల్లా నాయకులు నయీం సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

# స్వగ్రామం చిట్కుల్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

-అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు

-సంబరాల్లో పాల్గొని గ్రామస్థులతో కలిసి కేక్ కట్ చేసిన నీలం..





పటాన్ చెరు: ఏప్రిల్ 14 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

సమాజంలోని అట్టడుగు స్థాయి వారి సాధికారత కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన కృషి మనందరికీ నేటికీ స్ఫూర్తిదాయకమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని తన స్వగ్రామం చిట్కుల్ లో మున్సిపల్ వార్డ్ ఆఫీస్ సమీపంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆ మహనీయుడి జయంతిని పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్, నాయకులు, గ్రామస్థులతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు మరియు కేక్ కట్ చేసి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి, అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకుహొచోటు కల్పించారని అన్నారు. ప్రజలంతా మొదట విద్యావంతులైతేనే ఉన్నతమైన సమాజం ఏర్పడుతుందని నమ్మి ఆ దిశగా కృషిచేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అందరికీ దక్కేలా రాజ్యాంగ రూపకల్పన చేశారని తెలిపారు. ఆయన కల్పించిన హక్కుల తోనే నేడు మనమంతా స్వేచ్ఛగా జీవిస్తున్నామని స్పష్టం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కుల మత అసమానతలు లేకుండా స్వేచ్ఛగా జీవించాలని అంబేద్కర్ కలలుగన్నారని నేడు ఆ కలలను నిజం చేసే దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఆ మహనీయుడు ఇచ్చిన స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, సుంకరి రవీందర్,విష్ణువర్ధన్ రెడ్డి,పొట్టి నారాయణరెడ్డి, ఆంజనేయులు,వెంకటేష్, భుజంగం దుర్గయ్య, గోపాల్, చిన్న, అనిల్, రాజు, కృష్ణ, అనిల్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి అర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి ఘణంగ జరుపుకున్నారు





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ బండ్లగూడ

మేడ్చల్ జిల్లా : కీసర మండలం లోని బండ్లగూడ లో ఘనంగా డాక్టర్ బి అర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా బండ్ల గూడ లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన గ్రామస్థులు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భాస్కర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నాను నాయక్,శ్రీరామ్ మరియు కాలనీవాసులు పాల్గొనారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో. ఘనంగా.134.వ అంబేద్కర్ జయంతి

నివాస్ న్యూస్ ప్రతినిధి



నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ0 మాగనూర్ మండలం భారతీయ జనతా పార్టీ మాగనూరు మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి 134వ వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ మాగనూరు మండలం మాజీ అధ్యక్షులు నారాయణ గారు మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ మాట్లాడుతూల శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు, ఆయన ఆలోచనలకు గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తోంది. భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు, దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్ము ను రాష్ట్రపతి చేసింది. అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు భారతరత్న కోసం బిజెపి కృషి చేసింది. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్ లో చోటు కల్పించింది. అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసింది. అని మాట్లాడటం జరిగింది బీజేపీ నాయకులు దండు సాయిబాన్న. ఆంజనైయులు గౌడ్. కోమటి రాము. భరత్ కుమార్. భీంరాజ్. సుమన్. నరేష్ ఓబుళాపురం వెంకటయ్య. కుమార్. అఖిల్ బుత్ కమిటీ అధ్యక్షులు విరేశ్.శ్రీనివాసులు. బి. రవి మరియు బీజేవైఎం నాయకులు ఆనంద్ గౌడ్ అభి. రాజు. నవీన్ సాయి ధూమ్. వెంకటేష్. సుధీర్. సిద్దు. తదితరులు పాల్గొన్నారు

# మక్తల్ లో ఘనంగా.డా బిఆర్ అంబేద్కర్ 134.వ జయంతి

అంబేద్కర్.విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే.వాకిటి శ్రీహరి.

నివాస్ న్యూస్ ప్రతినిధి



నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం అంబేద్కర్ 134.వ జయంతి సందర్భంగా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా వాకిటి శ్రీహరి ఈ దేశానికి భవిష్యత్తులో ఏమి కావాలి ,ఎటువంటి బాటలో నడవాలి అని బీద , బడుగు బలహీన వర్గాలు,తాడిత పీడిత ప్రజలందరూ కూడా ఆర్థిక వ్యత్యాసం లేకుండా సమసమాజంలో అందరూ ఒక్కటిగా బతకడానికి ఏమి కావాలని ఒక దూర దృష్టి తో ఆలోచన చేసి అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారత దేశ ఔన్నత్యాన్ని పెంచిన మన డా " బి ఆర్ అంబేద్కర్ మన దేశంలో పుట్టడం మన అందరికి ఆదర్శనీయుల కావడం మన అందరి పూర్వ జన్మ సుకృతం అని అన్నారు ఇంతటి గొప్ప మహనీయుడిని స్మరించుకుంటూ వారి 134వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కుల సంఘాలు తదితరులు పాల్గొన్నారు

# కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సన్నిధిలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాజీ జెడ్పీటిసి వీరమ్మ గోపి సింగ్







వరంగల్ జిల్లా ఏప్రిల్ 14 నివాస్ న్యూస్ ప్రతినిధి:–

లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సన్నిధిలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాజీ జెడ్పీటిసి వీరమ్మ గోపి సింగ్ శనివారం గీసుగొండ మండలం కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు సాంప్రదాయ పద్ధతులతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సన్నిధిలో ప్రతి శనివారం నిర్వహించనున్న మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నిశాఖల అధికారులు,సిబ్బంది, ప్రజాప్రతినిధుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో జాతర జరుపుకున్నామని,కొమ్మాల జాతర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.అనంతరం జాతర విజయవంతం చేసిన సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులను రేవూరి ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే అభినందనలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి వీరమ్మ గోపి సింగ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు శనివారం గీసుగొండ మండలం కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు సాంప్రదాయ పద్ధతులతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సన్నిధిలో ప్రతి శనివారం నిర్వహించనున్న మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నిశాఖల అధికారులు,సిబ్బంది, ప్రజాప్రతినిధుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో జాతర జరుపుకున్నామని,కొమ్మాల జాతర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.అనంతరం జాతర విజయవంతం చేసిన సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులను రేవూరి ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే అభినందనలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి వీరమ్మ గోపి సింగ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# డా. బిఆర్ అంబేద్కర్ కి బీజేపీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించి మొక్కలు నాటారు



బొల్లారం: ఏప్రిల్ 14 (నివాస్ న్యూస్ ప్రతినిధి)



డా. బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బొల్లారం మున్సిపల్ బీజేపీ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించి, మొక్కలు నాటడం జరిగింది. బొల్లారం మున్సిపల్ (బీజేపీ కాలనీ )అంబేద్కర్ నగర్ కాలనిలోని అంబేద్కర్ విగ్రహనికి బొల్లారం బీజేపీ పార్టీ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆ మహనీయుడు జయంతి పురస్కరించుకొని మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ అక్షరమే ఆయన ఆయుధం ఆత్మ విశ్వాసమే ఆయన ఇంధనం దేశాభ్యుదయమే ఆయన జీవిత ధ్యేయంగా జీవించిన త్యాగశీలి ప్రజల్లో సమతను, మమతను కాంక్షించి బడుగు బలహీనులకు రాజ్యాంగమై రక్షణనిచ్చిన దేశప్రజల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత, భారత దేశ భాగ్య విధాత, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నమస్సులతో ప్రజలందరికి శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, సంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు టీ. రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అఖిల్, ఎస్సి మోర్చా అధ్యక్షులు అరుణ్, గణేష్, అనిల్, సంజయ్, హేమంత్ తదితరులు ఉన్నారు.

# అమెరికా సుంకాలతో భారత ఆర్థిక వ్యవస్థకు ప్రమాదం

ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం) :నివాస్ న్యూస్ ప్రతినిధి ఇటీవల అమెరికా పెంచిన సుంకాలతో భారత ఆర్థిక వ్యవస్థకు రానున్న రోజుల్లో ప్రమాదం ఏర్పడనుందని ప్రముఖ అర్థశాస్త్ర ఆచార్యులు డాక్టర్ కె.పద్మ అన్నారు. 'ట్రంప్ వాణిజ్య యుద్ధం – భారత్‌పై ప్రభావం' అన్న అంశంపై అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం సదస్సు నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం నిర్వహణ కమిటీ సభ్యులు కామేశ్వరరావు అధ్యక్షతన ఈ సదస్సు సాగింది. ముఖ్య వక్తగా హాజరైన పద్మ మాట్లాడుతూ.. ప్రస్తుతం అమెరికా అనుసరిస్తున్న విధానాలకు కారణాలను తెలియజేశారు. ట్రంప్ తాజా నిర్ణయాలతో ఉద్యోగ భద్రతకు ప్రమాదం ఏర్పడనుందన్నారు. ప్రస్తుతం దేశాల మధ్య ఉన్న అంతరాల కారణంగా సుంకాల విధింపు ప్రారంభమైందని తెలిపారు.

# ఉల్వనూర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:

పాల్వంచ మండలం ఉల్వనూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను కులమతాలకతీతంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్నటువంటి రాజకీయ నాయకులు పెద్దలు యువకులు మహిళలు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమము అంబేద్కర్ యువజన కమిటీ ఉలవనూరు వారి చే నిర్వహించడం జరిగింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసినటువంటి త్యాగాలను గుర్తు చేసుకోవడం జరిగింది. ఎన్ని ప్రతికూల పరిస్థితులైన ఎదుర్కొని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వలె ప్రతి మనిషి కష్టించి శ్రమించి ఉన్నత స్థితులకు చేరుకోవాలని దేశ ప్రజల కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన త్యాగాలను మరవకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన కమిటీ ఉల్వనూరు అధ్యక్షులు చాగల బాబు, మోటా నగేష్, తడికల ప్రభుదాస్, బర్రె లక్ష్మణరావు, బేతన్, రవి, మోటా జగదీష్, నెట్ అమృత రావు ప్రసాద్, దారం రమేష్, దారం చింటూ, బబ్లు, లవన్ సంసోన్ ప్రసాద్, గోపి విజయ్, నక్క నరసింహారావు, రాము మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు





నివాస్ న్యూస్ కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మిదేవిపల్లి మండలం పాలకేంద్రం వద్ద కొమరంభీం హాల్ లో జరిగిన భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఎ.ఇ.డబ్ల్యూ.సి.ఎ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్తగా ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ, సామాజిక న్యాయం, సమానత్వ సాధన కోసం ఆయన ఆదర్శాలను అనుసరించాలని హాజరైన నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పోలేబోయిన. వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి పెండెకట్ల. రామనాథం, తోలెం. వెంకటేశ్వర్లు, మలకం. స్వామి, జెజ్జర. లింగేశ్వరావు, కుంజా. బిక్షమయ్య, పడిగా. రామకృష్ణ, పూనెం. సమ్మయ్య, ఈసాల. రాంబాబు, ధనసరి. మధు బాబు తదితరులు పాల్గొన్నారు

# గిరిజన ఇంజనీరింగ్ శాఖ పాల్వంచ లో ఘనంగా 134 వ అంబేద్కర్ జయంతి వేడుకలు.







నివాస్ న్యూస్ పాల్వంచ

అంబేద్కర్ జయంతి వేడుకలను జ్యోతి ప్రజ్వలన తో పాటు కేక్ కట్ చేసి కార్యక్రమాన్నీ ప్రారంభించి ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ మధుకర్. ఈ యొక్క కార్యక్రమములో సహాయ ఇంజనీర్ శ్రీకాంత్ తో పాటు స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అంబేద్కర్ గారిని స్ఫూర్తిగా తీసుకోని విద్యార్థులు ఇప్పటి నుండి శ్రమిస్తే ఉన్నత పదవుల తో పాటు సమాజములో మంచి గౌరవము లభిస్తుందని సూచించారు. ఈ కార్యక్రములో పాల్గొన్న విద్యార్థులకు జనరల్ నాలెడ్జి పుస్తకాలు అందించినందుకు గాను పాఠశాల విద్యార్థులు. మధుకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .

# అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని నడుద్దాం టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వీరు నాయక్



నివాస్ న్యూస్ ఖమ్మం

భారతరత్న ప్రపంచ మేధావి భీమ్రావు రాంజీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో మహనీయుని ఆశయ సాధనకై నేటి సమాజం యువత విద్యార్థులు కృషి చేయాలని తను రాసిన రాజ్యాంగం పేద హరిజన గిరిజన బడుగు బలహీనవర్గాల ముస్లిం మైనారిటీల అభ్యున్నతికై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించి సమానత్వ సాధనకై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్, సేవాలాల్ సేన వ్యవస్థాపక నాయకులు కిషన్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షపతి రాథోడ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు భూక్య మంగ్య నాయక్, రాష్ట్ర కార్యదర్శి శ్యామ్లాల్ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాములు, లైవ్ జిల్లా కన్వీనర్ మంగీలాల్ జాదవ్ ,బాల్ సింగ్ నాయక్ దేవ్ సింగ్ నాయక్, రమేష్ నాయక్, రాము నాయక్ ,రాంజీ నాయక్, బాలాజీ తులసి రామ్ ,వీరన్న నాయక్, వీర్య నాయక్ మోతిలాల్ తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## -రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండం మోహన్ రెడ్డి



రాంచంద్రాపురం: ఏప్రిల్ 14 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా, రాంచంద్రాపురం మండల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం, మండల శాఖ కార్యాలయం, బీరంగూడ యందు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారూ. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతఉద్యోగుల సంఘం రాష్ట్రఉపాధ్యక్షులైన గుండం మోహన్ రెడ్డి ,మండలశాఖ ప్రధాన కార్యదర్శి సి. హెచ్ రాములు, మండలశాఖ ఆర్థిక కార్యదర్శి జి.బసవరాజు, మండలశాఖ ప్రచార కార్యదర్శి పి.ప్రతాప్ రెడ్డి , ఇతర ప్రతినిధులు ఆర్..ప్రకాశ్, బి. విఠలాచారి, ఎం ఎం శర్మ, రాఘవేంద్ర చారి, ఆర్.మాణిక్ రావు, శ్రీరాములు రెడ్డి , కె.రామచంద్రారావు , బయ్యపు రెడ్డి, సి.గోపాల్ , అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంబెడ్కర్ ఆశయాలను కొనసాగిద్దాం ఎం.ఎల్.ఎ అమిలినేని





హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, విద్యావేత్త, సమాజంలో అసమానతలు తొలగించేందుకు అట్టడుగు వర్గాలను చైతన్యం చేసేలా కృషి చేసిన డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని అంబెడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు టీడీపీ నాయకులు, ఎమ్ ఈ ఎస్, ఎమ్ ఆర్ పీ ఎస్ నాయకులతో కలసి కేక్ కట్ చేసి అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదికలో అంబెడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యేఅమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ అంబెడ్కర్ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అసమానతలను తొలగించి అందరూ సమానంగా జీవించాలని అందుకు విశేషంగా కృషి చేశారని అదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, అంబెడ్కర్ ఆశయాలను ముందు తరాలకు తెలపాలని పేర్కొన్నారు.. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# హనుమకొండ జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ (ఏఐబిఎస్ఎస్) ఆత్మీయ సమ్మేళనం...





హనుమకొండ జిల్లా ఏప్రిల్ 14 నివాస్ న్యూస్ ప్రతినిధి:-

ఈరోజు (ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, డి రాములు నాయక్ (మాజీ ఎమ్మెల్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం హనుమకొండ జిల్లాలో కిషన్ సింగ్ రాథోడ్, అజ్మీర రాజు నాయక్, బి లక్ష్మణ్ నాయక్, బానోత్ సింగిల్ నాయక్, బాదావత్ లాలూ నాయక్ పోరిక ఈశ్వర్ సింగ్ బానోతు వెంకన్న నాయక్ లావుడియా రాజు నాయక్ నవీన్ నాయక్ వెంకట్ హుస్సేన్ నాయక్ బాలాజీ నాయక్ మోహన్ నాయక్ సుమన్ నాయక్ తిరుపతి ఆధ్వర్యంలో జరిగింది. ప్రముఖ నాయకులు పాల్గొని, బంజారా సమాజ అభివృద్ధి, సౌభ్రాతృత్వం, మరియు సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే అంశాలపై చర్చించారు. సమాజానికి ప్రాధాన్యం ఉన్న అంశాలపై చర్చలు: బంజారా యువతకు మెరుగైన విద్యా అవకాశాలు మరియు నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా ఆర్థికంగా మరియు సామాజికంగా ఎదగడం. బంజారా సమాజానికి రాష్ట్ర మరియు కేంద్ర స్థాయిలో మరింత ప్రాతినిధ్యం కల్పించడం, సమాజ గళాన్ని బలంగా వినిపించడ బంజారా సమాజం యొక్క సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం. బంజారా సమాజంలోని నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడ అంతర్గత విభేదాలను తగ్గించి, బంజారా సంఘాన్ని ఐక్యంగా ఉంచేందుకు కృషి చేయడం ఈ సమావేశంలో నాయకులు సమాజ ప్రగతికి అందరూ ఐక్యంగా పనిచేయాలి అన్న సందేశాన్ని స్పష్టంగా తెలియజేశారు. కార్యక్రమం చివరిలో, భవిష్యత్తు కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు మరియు సమాజ అభ్యున్నతికి అవసరమైన చర్యలను ప్రకటించారు

# 135వ అంబేద్కర్ జయంతి కార్యక్రమం టి జి ఎస్ ఆర్ టీ సి పరకాల డిపోలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ ద్వారా జయంతి కార్యక్రమాలు ఘనంగా జరిగినాయి...






హనుమకొండ జిల్లా పరకాల 14 నివాస్ న్యూస్ ప్రతినిధి:- ఈ కార్యక్రమంలో ఎం ఎఫ్ రాజశ్రీ మరియు ఎస్ టి ఐ కృష్ణకుమారి వారి చేతుల మీదుగా అంబేద్కర్ యొక్క నిలువెత్తు చిత్రపటాన్ని డిపో ఆవరణలో ఆవిష్కరించారు ఆ తదుపరి డిపోలో పని చేయుచున్న మహిళా స్వీపర్స్ చీరల పంపిణీ లావుడియా గోవర్ధన్ నాయక్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఈ ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ కొందరు వాడు కాదు ఆయన అందరివాడు, కుల నిర్మూలన జరిగినప్పుడే ఈ దేశం ముందుకు పోతుంది అదే నిజమైన అభివృద్ధి అని ప్రసంగంలో వాక్యానించినారు, తదుపరి ఎం ఎఫ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు.ల ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు శ్రీ రవీందర్, డి మోహన్, శ్రీమతి ఎమ్ సునీత, జీ రమేష్, బిసి మొగిలి తదితరులు పాల్గొన్నారు

# కుషాయిగూడ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



నివాస్ న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుషాయిగూడ

మేడ్చల్ జిల్లా: భారత రాజ్యాంగ నిర్మాత, సామజిక న్యాయవేత్త డా బి ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాలో భాగంగా కుషాయిగూడ అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక ఉప్పల్ ఏం ఎల్ ఎ బండారి లక్ష్మారెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించరు. తదనంతరం ఏం ఎల్ ఎ బండారి లక్ష్మారెడ్డిబండారి మాట్లాడుతూ.. జ్ఞానం, సమానత్వం, స్వేచ్ఛ ఇవి పదాలు మాత్రమే కాదు, ఒక మహానుభావుడు ఈ విలువల కోసం తన బతుకంతా పోరాడాడు వీటి కోసమే అయన జీవితాన్ని అంకితం చేసిండు అయన ఎవరో కాదు డా బి ఆర్ అంబేద్కర్ గారు అని గుర్తుచేశారు. ఒక సామాన్య వ్యక్తి గా పుట్టి, అసాధారణంగా జీవించి అసమాన్యంగా భారత దేశ చరిత్రను మలచిన నేత డా బి ఆర్ అంబేద్కర్ గారు అని అయన కొనియాడారు. డా బి ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా అయన ఆశయ సాధనకు కృషి చేయాలి అని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, పండాల శివకుమార్ గౌడ్, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి వనగట్ల చక్రపాణి గౌడ్, కొత్త రామారావు, సీతారాం రెడ్డి, వెంపల్లి పద్మారెడ్డి, నేమురి మహేష్ గౌడ్, గంప కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, జై కృష్ణ, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు క్యాత దినేష్, కొడకండ్ల యాదయ్య, వాసుదేవ ముదిరాజ్, బాలనర్సింహా వంశరాజ్, సారా అనిల్ ముదిరాజ్ , యాదగిరి, చల్లా వెంకటేష్, ఎల్ సీ టి రాజు ముదిరాజ్, బుడంపల్లి వెంకటేష్ గౌడ్, జి.కృష్ణ కుమార్, నల్లచెరువుల జనార్ధన్, దయానంద్, చల్లా సురేష్, బన్నపురం నాగరాజు, భాస్కర్, హనుమంతు, సత్తి, దుసరి శంకర్ గౌడ్, అంజి యాదవ్, శ్యామ్, కార్తీక్, స్వామి, చంద్ర మౌళి, అనిల్ యాదవ్, సంపత్, రాజేష్, సాయి గౌడ్, శ్రీరాములు, బిక్షపతి, ఉల్లిగడ్డ వెంకటేష్, రాంచందర్ గౌడ్, కృష్ణ, నాని, నరేష్, సన్నీ అరుణ్, జగదీష్, టి బాబు, టి నర్సింగ్ రావు, శ్రీనివాన్ కాంతారావ్, సురేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచే ఎస్సీ వర్గీకరణ అమలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ సోమవారం నుంచి అమలు కానుంది దాదాపు 30 ఏళ్ల పాటు వర్గీకరణ కోసం జరిగిన పోరాటానికి ప్రతిఫలంగా దీని అమల్లోకి తీసుకువస్తూ ఉత్తర్వులు నిబంధ నలు జారీ కానున్నాయి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజు న వర్గీకరణ అమలు తేదీగా పేర్కొంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది, ఎస్సీ ఉప కులాల దశాబ్దాల కళ ఎట్టకేలకు నెరవేరింది ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ప్రభుత్వం జీవో విడుదల చేసింది దీనితో ఎస్సి ఉప కులాలకు 15 శాతం రిజర్వేషన్లు అధికారికంగా అమలుకు రానున్నాయి, ఎస్సీల్లో ఉన్న మొత్తం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించి కేటాయింపులు చేశారు. సామాజిక రంగ విద్యాపరంగా ఆర్థికంగా పూర్తిగా వెనుకబడిన వారిలో 15 ఉపకులాలు ఉన్నాయని గుర్తించి గ్రూపు 1 కింద ఒక శాతం, మధ్యస్థంగా లబ్ధి పొందిన 18 ఉపకులాలకు గ్రూప్ 2 కింద 9% గణనీయంగా లబ్ధి పొందిన 26 ఉప కులాలను గ్రూప్ 3 కింద 5% రిజర్వేషన్లు ప్రభుత్వం కేటాయించింది.. అంతకంటే ముందు ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం సచివాలయంలో భేటీ అవుతుంది. ఉత్తర్వులను విడుదల చేసిన అనంతరం మంత్రులు జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి.. ఎస్సీ రిజర్వేషన్ల అమలు జీవో తొలి కాపీని అందిస్తారు. జీవో అమల్లోకి వచ్చినప్పటి నుంచి వెలువడే అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రకటనలు, విద్యా సంస్థల ప్రవేశాలకు వర్గీకరణ వరిస్తుంది. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత దేశంలో ఎస్సీ వర్గీకరణను పూర్తి చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలవడం గమనార్హం.

# అంబేద్కర్ ఆశయాలే బడుగు బలహీన వర్గాలకు శ్రీరామరక్ష





**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగం రచించిన అంబేద్కర్ ఆశయాలే ప్రజలందరికీ శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అణగారిన ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. ఆ మహనీయుని ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, కాల్వ దేవదాస్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండ వెంకన్న గౌడ్,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,వై వెంకటేశ్వరరావు, బాలినేని నాగేశ్వరరావు, ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సంఘం నాయకులు కాల్వ భాస్కరరావు, కాల్వ ప్రకాష్,కొత్తపల్లి సోమయ్య, కత్తి శ్రీను, దాసరి నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు చింతా నాగరాజు,ఎస్కే చాంద్ పాషా,కందుకూరి రాము,ఉండేటి శాంతి వర్ధన్,దారా చిరంజీవి, పులి సత్యనారాయణ,బండి అంబేద్కర్, సందు ప్రభాకర్, కాపా శ్రీను,ఎస్.కె భాష, డిష్ నాగేశ్వరరావు,వాసు మల్ల సుందర్,మల్లికార్జున్, ప్రదీప్,ఆర్ శ్రీను, ఎస్ టి సెల్ జిల్లా కార్యదర్శి బట్టు దేవీలాల్ నాయక్, దర్మసోత్ ఉపేందర్, బట్టు వీరు నాయక్,మస్నా శ్రీనివాసరావు, ఎస్.కె షఫీ, బండి నాగరాజు, నందిగామ జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.


# గోవుల మృతిపై నేను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా

**నేను చూపిన ఫోటోలు మార్ఫింగ్ చేసినవి కావు.**



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**

నేను చెప్పింది అబద్ధమైతే ఎలాంటి విచారణకైనా సిద్ధం. గోశాలలో ఉన్న ఆవులకు కాలం చెల్లిన మందులను వాడారు. బీఆర్ నాయుడు బెదిరింపులకు భయపడను నాపై దేశవ్యాప్తంగా బీఆర్ నాయుడు కేసులు పెట్టించిన భయపడను. టీటీడీ ఈవో శ్యామలరావు 43 గోవులు మృతి చెందాయని ప్రకటించారు. ఎట్టకేలకు టీటీడీ ఈవో, చైర్మన్ నిజాన్ని ఒప్పుకున్నారు..వెంటనే ఈవోను సస్పెండ్ చేసి చైర్మన్‌ను తొలగించాలివైసీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి



# విశాఖ మధురవాడలో దారుణం




**వైజాగ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**

గర్భిణిని హత్య చేసిన భర్త జ్ఞానేశ్వర్. అదుపులోకి తీసుకున్న పోలీసులు, హత్య చేసినట్టు ఒప్పుకున్న జ్ఞానేశ్వర్.. కొంతకాలంగా భార్య అనూష, భర్త జ్ఞానేశ్వర్ మధ్య గొడవలు. రెండేళ్ల క్రితం ప్రేమ పెళ్లి చేసుకున్న అనూష, జ్ఞానేశ్వర్.

# అంబేడ్కర్ జయంతి వేళ ఆయన గురించి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**

అంబేడ్కర్ 1891 ఏప్రిల్ 14న ఎంపీలోని మోవ్లో జన్మించారు. విదేశాల్లో ఎకనామిక్స్లో డాక్టరేట్ పొందిన తొలి ఇండియన్ స్వాతంత్ర్యం తర్వాత మన దేశానికి తొలి న్యాయ మం( రాజ్యాంగ పరిషత్ ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా సేవలు 64 సబ్జెక్టుల్లో మాస్టర్, ఆ తరంలో అత్యంత విద్యా వంతులు అణగారిన వర్గాలకు విద్య, అంటరాని వారికి సమాన హక్కుల కోసం పోరాటాలు1956DEC 6న ఢిల్లీలో కన్నుమూశారు.

# అమర్నాథ్ యాత్ర-2025కి రిజిస్ట్రేషన్ ప్రారంభం



**ఉత్తరాఖండ్/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**

జూలై 3 నుంచి ఆగష్టు 9 వరకు జరిగే అమర్నాథ్ యాత్ర–2025 కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైంది. ఈ యాత్రకు వెళ్లాలనుకునే వారు కచ్చితంగా ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. https://jksasb.nic.in/ సైట్లో పాస్పోర్ట్ సైజ్ ఫొటో, హెల్త్ సర్టిఫికెట్, ఓటీపీ సమర్పించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది కలిసి గ్రూప్ రిజిస్ట్రేషన్ కూడా చేసుకునే వెసులుబాటు కూడా ఉంది.

# ఏపీలో రూ.5,001 కోట్లతో ఎల్ జి కొత్త ప్లాంట్!




**తిరుపతి నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**

ఏపీలోని తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో ఎల్ జి.కంపెనీ కొత్త మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతోంది. మే 8న దీని ఓపెనింగ్ సెర్మనీ ఉండే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం గతేడాది నవంబర్లో 247 ఎకరాలను కేటాయించింది. రూ.5,001 కోట్ల పెట్టుబడులను ఆమోదించింది. ఈ ప్లాంటులో ఫ్రిజ్లు, ఏసీలు, వాషింగ్ మెషీన్లు, టీవీలు, కంప్రెషర్లను తయారు చేయనున్నారు. 1,495 మంది స్థానికులకు ప్రత్యక్ష ఉపాధి కల్గనుంది.

# స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవాపూర్ శివారు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం



**జనగాం జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**

లారీని వెనుక నుండి డీ కొన్న కారు. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి. ఇద్దరికీ తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు.ల హనుమకొండ నుండి హైదరాబాద్ వెళుతున్న కియా కారు. సంఘటన స్థానానికి చేరుకున్న పోలీసులు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వామపక్ష ఐక్యతకు కృషి

**నివాస్ న్యూస్ ప్రతినిధి** న్యూఢిల్లీ బ్యూరో : వామపక్ష ఐక్యతను బలోపేతం చేయాలని, దీనికోసం పట్టుదలగా కృషి చేయాలని సిపిఎం, సిపిఐ నేతలు నిర్ణయించారు. సిపిఎం నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎంఎ బేబి , సిపిఐ ప్రధాన కార్యాలయం (అజయ్ భవన్)కు సోమవారం వెళ్లారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు నీలోత్పల్‌బసు, అశోక్‌ధావలే, ఆర్ అరుణ్‌కుమార్ తదితరులతో కలిసి ఎంఎ బేబి సిపిఐ కార్యాలయానికి వెళ్లారు. సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ ప్రధాన కార్యదర్శి డి రాజాతో పాటు, సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు అనీరాజా, పల్లబ్ సేన్ గుప్తా, కష్ణా ఝా తదితరులు సిపిఎం బృందానికి స్వాగతం పలికారు.

అనంతరం ఇరు పార్టీల నేతలు సమావేశమైనారు. వివిధ అంశాలపై ప్రాథమికంగా చర్చించారు. ఈ సమావేశంలో సిపిఐకు చెందిన పలు ప్రజా సంఘాల నేతలు కూడా పాల్గొన్నారు.

# ప్రజలకు ఆర్టీసీ సేవలు అద్వితీయం

## సత్యవేడు - బెంగుళూరు కొత్త బస్సు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**






సత్యవేడు ప్రజలు తాము కోరుకున్న గమ్యస్థానానికి సకాలంలో చేరవేయడంలో ఆర్టీసీ సేవలు అద్వితీయమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కొనియాడారు. సోమవారం ఉదయం 11.30 గంటలకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా సత్యవేడు – బెంగళూరు కు కేటాయించిన నూతన బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల పల్లెలకు ఆర్టీసీ సేవలను విస్తరించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గారికే దక్కుతుందన్నారు. అదేవిధంగా ఆర్టీసీని మరింతగా విస్తరించి ప్రజలకు చేరువయ్యే విధంగా రోడ్డు రవాణా సంస్థను తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అని కొనియాడారు.ఈ సందర్భంగా మరికొన్ని ప్రాంతాలకు ఆర్టీసీ సేవలను విస్తరించాల్సి ఉంటుందని డిపో మేనేజర్ ను ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గ ప్రజల కోరిక మేరకు వినతి పత్రాన్ని ఎమ్మెల్యే సమర్పించారు. అనంతరం నూతన బస్సును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడంతోపాటు అందులో ఎక్కి ఎమ్మెల్యే ప్రయాణం చేసి అందరిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిండు గర్భిణీ భార్యను హతమార్చిన కసాయి భర్త

**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**



విశాఖ మధురవాడలో దారుణ ఘటన సోమవారం వెలుగు చూసింది. నిండు గర్భిణీని చంపేశాడో దుర్మార్గపు భర్త. విశాఖ జిల్లాకు చెందిన గెద్దాడ జ్ఞానేశ్వరరావు, అనూష రెండేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. పెద్దలు ఒప్పుకోకపోవడంతో ఇద్దరూ ఒంటరిగా మధురవాడ పీఎం పాలెం ఊడా కాలనీలో నివాసం ఉంటున్నారు. స్కాట్స్, సాగర్ నగర్ వ్యూ పాయింట్ వద్ద జ్ఞానేశ్వర్ రెండు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో అనూష గర్భం దాల్చింది. మరో 24 గంటల్లో ప్రసవించనుంది. అయితే వారిద్దరి మధ్య కొన్ని నెలలుగా మనస్పర్థ లు చోటు చేసుకున్నాయి. దీంతో అప్పుడప్పుడూ గొడవపడేవాడు. అయితే సోమవారం ఉదయం సైతం వారి మధ్య వివాదం తలె త్తింది. అది కాస్త ఘర్షణకు దారి తీసింది. గర్భిణీ అనే విషయం మరిచి రెచ్చిపోయిన అతను భార్యపై దాడి చేశాడు. ఆమె గొంతు నులిమి అతి కిరాతకంగా హత్య చేశాడు. అనంతరం తన బంధువు లు, స్నేహితులకు ఫోన్ చేసి అనూషకు ఆరోగ్యం బాగోలేదని చెప్పాడు. వెంటనే రావాలని కోరాడు. దీంతో హుటాహుటిన వారందరూ అక్కడికి చేరుకుని ఆమెను ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు సదరు యువతి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. దీంతో అనూష మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీకి తరలించారు.

# కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**



ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కామెంట్స్. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేయుట చాలా సంతోషంగా ఉంది. రాష్ట్ర అభివృద్ధి ప్రధాత చంద్రబాబు సహకారంతో అభివృద్ధి సంక్షేమం ఎజెండాగా ముందుకు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే రూ, 3,50,59,206 లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశాం.. నేడు 26,మంది లబ్ధిదారులకు 30,49,714/– సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ.. సీఎం సహకారంతో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ లో రాష్ట్రంలో కావలి రెండో స్థానం, జిల్లాలో నెంబర్ వన్ స్థానంలో ఉన్నాము.. రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు రోజుకు 18 గంటలు కష్టపడి పనిచేస్తున్నారు.. నమోదు చేసుకున్న నెల రోజుల్లోనే సీఎం సహాయనిధి లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత టిడిపి ప్రభుత్వానిది ఆరోగ్యశ్రీ కింద అందుబాటులోకి రాని వైద్య ఖర్చులు సీఎం సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు.. సీఎం చంద్రబాబు సహకారంతో కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తాం.. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వెల్లడి.

# ఎన్ కౌంటర్ లో కామాంధుడు హతం

## నిందితున్ని కొద్ది గంటల్లోనే కాల్చి చంపిన ఎస్ ఐ అన్నపూర్ణ

**హైదరాబాద్ నివాస్ న్యూస్**



ఏప్రిల్ 14కర్ణాటకలోని హుబ్బిల్లి లో ఐదేళ్ల చిన్నారి అపహరణ హత్య కేసులో నిందితుడు పోలీసులు ఎన్కౌంటర్ లో హతమయ్యాడు, ఘటన లో పోలీసులు కూడా గాయ పడినట్లు అధికారులు వెల్లడించారు. నిందితుడిని బీహార్లోని పాట్నాకు చెందిన నితీష్ కుమార్(35) గా గుర్తించారు. ఈ ఘటన. కొప్పళకు చెంది న ఓ కుటుంబం ఉపాధి నిమిత్తం హుబ్బళ్లికి వలస వచ్చింది. చిన్నారి తండ్రి పెయింటర్. తల్లి గృహిణి. ఆదివారం ఉదయం తండ్రి పనికి వెళ్లగా, తల్లి ఇంట్లో పనిచేసుకుంటోంది. చిన్నారి ఇంటి బయట ఆడుకుం టుండగా, ఒక యువకుడు చాక్లెట్ ఆశ చూపి ఆమెను సమీపంలోని ఓ పాడు బడిన షెడ్డుకు తీసుకెళ్లాడు. అక్కడ అత్యాచారానికి పాల్పడి కిరాతకంగా హత్య చేశాడు. తల్లిదండ్రులు తమ ఇంటి సమీపంలోని సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించి ఓ యువకుడు బాలికను ఎత్తుకెళ్లినట్టు గుర్తించారు. షెడ్డులో చిన్నా రి శవమై కనిపించడంతో ప్రజా, కన్నడ, యువ సంఘాలు పెద్ద ఎత్తున నిరసనకు దిగాయి. మరోవైపు, నిందితుడిని బిహార్‌కు చెందిన రితేశ్‌కుమార్‌గా గుర్తించిన పోలీసులు అతడిని అదు పులోకి తీసుకునేందుకు యత్నించారు. అతడు తప్పించుకునే ప్రయత్నంలో ఎదురు దాడికి దిగగా పోలీసులు కాల్పులు జరిపారు. నితేశ్‌కుమార్ ఛాతీలోకి బుల్లెట్ దూసు కెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటనలో ఎస్‌ఐ, ఇద్దరు సిబ్బంది గాయపడ్డారు

# యెమెన్‌లో అమెరికా వైమానిక దాడులు.. ఆరుగురు మృతి

సానా :**నివాస్ న్యూస్ ప్రతినిధి** యెమెన్ రెబెల్స్ నియంత్రణలో వున్న రాజధాని సానాపై అమెరికా జరిపిన వైమానిక దాడుల్లో ఆరుగురు మరణించగా, 26మంది గాయపడ్డారు. ఆదివారం రాత్రి ఈ దాడులు జరిగాయి. ఇదిలా వుండగా అమెరికాకు చెందిన ఎంక్యు రీపర్ డ్రోన్‌ను తాము కూల్చివేశామని హౌతి రెబెల్స్ తెలిపారు. నెల రోజుల క్రితం అమెరికా ఈ తరహాలో దాడులు ఆరంభించినప్పటి నుండి ఇప్పటివరకు 120మందికి పైగా మరణించారని హౌతి ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. రెండు వారాల్లో రెబెల్స్ జరిపిన నాల్గవ దాడి ఇది. స్థానికంగా తయారుచేసిన క్షిపణితోనే తాము ఆ డ్రోన్‌ను లక్ష్యంగా చేసుకున్నామని హౌతిలు తెలిపారు.

## పార్లమెంట్ హౌస్ లోని ప్రేరణ స్థలం వద్ద అంబేద్కర్ నివాళులు అర్పించిన రాష్ట్రపతి ప్రధానమంత్రి



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**

పార్లమెంట్ హౌస్ లోని ప్రేరణ స్థల్ వద్ద అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ

## యలం నర్సింహారావ్ మృతి బాధాకరం వారి అంత్యక్రియలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు




**మంగపేట. మడల్ నివాస్.న్యూస్. ఎప్రిల్ 14**

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి – స్త్రీ శిశు సంక్షేమ శాఖమంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్నా ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి సూచన మేరకు, సోమవరాం రోజు మంగపేట మండల మల్లూరు మోట్లగూడెం గ్రామ పంచాయతీకి చెందిన యాలం నరసింహారావు ఇటీవల ప్రకృతి వైపరీత్యంలో వడగండ్ల వాన కురవడం వల్ల పంట నష్టం ఏర్పడుతుంది అనే భయంతో మొన్నటి రోజు రాత్రి పురుగుల మందు తాగి హాస్పటల్లో చికిత్స పొందుతూ నిన్నటి రోజున స్వర్గస్తులు అవ్వగా హాస్పిటల్ ఖర్చులు ప్రభుత్వమే చెల్లించగా ఈరోజు వారి స్వగ్రామం మోట్లగూడెంలో అంత్రక్రియలు నిర్వహించగా అంత్యక్రియల ఖర్చులకు నరసింహారావు భార్య లక్ష్మి కి 15వేల రూపాయలను ఆర్థిక సహాయం చేసి చరవాణిలో ఆమెతో మంత్రి సీతక్క మాట్లాడుతూ నరసింగ రావు మృతి బాధాకరం రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేస్తూ అన్నివేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సెక్రటరీ పూజారి సమ్మయ్య , జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాటబోయిన నరసింహారావు, మండల ప్రచార కార్యదర్శి ఎర్రగాని సురేష్, గ్రామ అధ్యక్షులు తాతినేని హరికృష్ణ, సీనియర్ నాయకులు బసరు కాని హరికృష్ణ, తదితరులు హాజరయ్యారు.

## ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో రామచంద్రా పురం లో అంబేద్కర్ జయంతి వేడుక

### అణగారిన వర్గాల ఆశా జ్యోతి అంబేద్కర్
### పోరాడితేనే హక్కులు అమలు అవుతాయి.
### ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి





**నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**

ఈ దేశ చరిత్ర గురించి మాట్లాడుకోవలసి వస్తే అంబేద్కర్ పుట్టుక ముందు పుట్టిన తర్వాత అని మాట్లాడు కోవాల్సి వస్తుందని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి పేర్కొన్నారు. సమాజంలో వేళ్లునుకు పోయిన సాంఘిక దూచారాలు, అసమానతలు,అంటరానితనం వంటి సమస్యలను ప్రార ద్రోలిన వైతాలీకుడు అంబేద్కర్ అన్నారు. వెంకటాపురం మండలం లోని రామ చంద్రాపురం గ్రామం లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుక మంగళవారం మండల అధ్యక్షులు ముర్రం రాజేష్ అధ్యక్షతన జరిపినారు. మతత్వ శక్తుల చేతుల్లో రాజ్యాంగం బందీ అయిందని ఆందోళన వ్యక్తం చేసారు . దేశ ప్రజల రక్షణ కోసం వచ్చిన రాజ్యాంగానికి అధికార స్వార్ధ శక్తుల కారణంగా రక్షణ కరువైందని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు. రాజ్యాంగ మౌలిక స్వరూప అంశాలైన ఫెడరలిజం, లౌకికవాదం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, న్యాయశాఖ స్వతంత్రత మొదలైన వాటిని కాపాడుకోవాలనే చర్చ దేశంలో విస్తృత స్థాయిలో జరుగాలని పిలుపునిచ్చారు . గవర్నర్ల అధికారాలు, పక్స్ చట్టం, జమిలి ఎన్నికలు. డీలిమిటేషన్ మొదలైన అంశాలపై కూడా కూడా అనేక అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి అని అన్నారు . దీనికి కారణం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అని నర్సింహా మూర్తి వ్యాఖ్యణించారు.జాతీయ విద్యా విధానం తెచ్చి మత తత్వాన్ని విద్యార్థులకు బోదిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్, న్యాయవస్థ ల పైన తీవ్ర స్థాయిలో ఆధిపత్యం కేంద్రం కొనసాగిస్తోందని అన్నారు. డి లిమిటెషన్ పేరుతొ దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేందుకు కుట్రలు చేస్తోందని వివరించారు. ఆ సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు మాట్లాడుతూ 1973లో భారత సుప్రీంకోర్టు కేశవనాంద భారతి వర్సస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసులో చారిత్రాత్మకమైన తీర్పు చెప్పింది అని తెలిపారు . రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్పు చేసే అధికారం పార్లమెంట్ కు లేదని చెప్పిందని అన్నారు . మౌలిక స్వరూప లక్షణాలుగా ఫెడరలిజం లౌకికవాదం, ప్రజాస్వామ్యం, న్యాయశాఖ స్వతంత్రత మొదలగు వాటిని తెలిపింది అన్నారు . గత పదేళు ్లగా నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని దెబ్బ తీయటానికి అనేక కుతంత్రాలు చేస్తోందని విమర్శించారు. ముఖ్య అతిధి చెన్నం గోపి మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఒకటవ నిబంధన భారతదేశాన్ని 'యూనియన్ ఆఫ్ స్టేట్స్' గా పేర్కొన్నది అని అయన తెలియజేసారు . కేంద్రంతో పాటు రాష్ట్రాలు ప్రాధాన్యత కలిగి ఉండాలని చెప్పిందన్నారు . రాజ్యాంగం ఏడవ షెడ్యూల్ కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలుగా అధికారాలను కేంద్ర, రాష్ట్రాల మధ్య విభరించింది అని గోపి అన్నారు.. కేంద్రం గత పదేళ్లుగా రాష్ట్రాల అధికారాలను తన గుప్పిట్లోకి తీసుకున్నదని, జీఎస్టి ద్వారా రాష్ట్రాల ఆర్థిక వనరులు కేంద్రం చేతుల్లోకి వెళ్లాయి అన్నారు. జీఎస్టి వలన రాష్టాలు రూ. 3 లక్షల కోట్లు నష్టపోయి ఆర్థిక సంఘాలు చేసే సిఫార్సులను కేంద్రం తన ఇష్టానుసారంగా అమలు చేస్తున్నది అని మండిపడ్డారు . రాష్ట్ర జాబితాలోగల వ్యవసాయంపై కేంద్రం చట్టాలు చేయడం ఫెడరలిజానికి పూర్తి విడుద్ధం అన్నారు.వక్ఫు బోర్డు లను రద్దు చేయడం లాంటి ఘటనలు చోటు చేసుకోవడం రాజ్యాగానికి పొంచి ఉన్న ప్రమాదం అన్నారు.మండల ఉపాధ్యక్షులు కుంజ మహేష్, ముర్రం రామలక్ష్మి, సాలం చిలకమ్మా, వాసం రజిని, నాయోమి, రాజకుమారి, కొర్స శ్యామల, వీరస్వామి, శోభన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## ఈనెల చివరి వారంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**

ఏపీలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. అయితే, తెలంగాణలో త్వరలో ఇంటర్ పరీక్షల ఫలితాలను వెల్లడించేం దుకు ఇంటర్మీడియట్ బోర్డు సన్నాహాలు చేస్తోంది. ఈనెల 21 లేదా 25వ తేదీల్లో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదలయ్యే అవకాశం ఉంది. విద్యార్థి దశలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఎంతో కీలకం. విద్యార్థి కెరీర్ కు పునాదులు వేసుకునే క్రమంలో పదో తరగతి పరీక్షలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రతిష్టాత్మకంగా భావిస్తారు. టెన్త్ ఫలితాల అనంతరం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఈ క్రమంలో తెలంగాణలో పదో తరగతి పరీక్షల ఫలితాలపై పరీక్షలు రాసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తెలంగాణలో మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరిగాయి. మొత్తం 2,650 కేంద్రాల్లో రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షలు నిర్వహించగా.. సుమారు ఐదు లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఏప్రిల్ 7వ తేదీ నుంచి 19 కేంద్రాల్లో సమాధాన పత్రాల మూల్యాంకనాన్ని అధికా రులు ప్రారంభించారు. 15వ తేదీ వరకు మూల్యాంకనం ప్రక్రియ జరగనున్నట్లు తెలుస్తోంది. సమాధాన పత్రాల మూల్యాంకనం ప్రక్రియ పూర్తయిన తరువాత ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా మరోసారి పేపర్లను అధికారులు చెక్ చేయనున్నట్లు తెలుస్తోంది. అందుకోసం వారంరోజుల సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో పదో తరగతి పరీక్షల ఫలితాలను ఈనెల 25వ తేదీ తరువాత విడుదల చేసేందుకు విద్యాశాఖ దృష్టిసారించినట్లు తెలుస్తోంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షల ఫలితాలు వెల్లడించిన తరువాతనే టెన్త్ పరీక్షల ఫలితాలను వెల్లడించే అవకాశం ఉంది. పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఫలితాలను ఎస్ఎస్సీ బోర్డు అధికారిక వెబ్ సైట్ https://bse.telangana.gov.in ద్వారా చెక్ చేసుకోవచ్చు.


## 69 లక్షల రైతు కుటుంబాలకు భూభారతి అంకితం-రేవంత్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**

తెలంగాణలో జరిగిన పోరాటాలన్నీ భూమి చుట్టూ తిరిగాయి జల్.. జంగిల్.. జమీన్ నినాదంతో కుమురంభీమ్ పోరాటం ధరణి కారణంగా తహశీల్దార్‌పై దాడి జరిగింది-రేవంత్ ధరణి కారణంగా జంట హత్యలు జరిగాయి రెవెన్యూ సిబ్బందిని దొంగలుగా చిత్రీకరించారు-రేవంత్ ప్రజాభిప్రాయాన్ని సేకరించి చట్టాన్ని తయారుచేశాం గొప్ప లక్ష్యం ప్రజలకు చేరాలంటే.. భూభారతిపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి-రేవంత్ రెవెన్యూ సిబ్బందిని మేం పూర్తిగా విశ్వసిస్తున్నాం ప్రజా దర్బార్‌లతో ప్రజాసమస్యలు తెలుసుకోవాలి భూదార్‌తో భూమి వివరాలు తెలుసుకునే అవకాశం-రేవంత్

## బెల్జియంలో ప్రముఖ వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీ అరెస్ట్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**

రూ.13,500 కోట్ల పంజాబ్ నేషనల్ బ్యాంక్ మోసం కేసులో ఛోక్సీపై అభియోగాలు మెహుల్ ఛోక్సీని ఇండియాకు రప్పించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టిన భారత ప్రభుత్వం 2018లో భారత్ నుంచి పారిపోయిన ఛోక్సీ ...

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికి ఇవే మా ఘన నివాళులు





**గాజువాక, నివాస్ న్యూస్, ఏప్రిల్ 14**

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గల కణితి అంబేద్కర్ కాలనీలో వార్డ్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి గాజువాక తొలి శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామయ్య పాల్గొని అంబేద్కర్ విగ్రహాల పూలమాలవేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 మధ్యప్రదేశ్ లో గల మాన్ ఊరులోజన్మించారు విదేశాల్లో ఎకనామిక్స్ డాక్టరేట్ పొందిన తొలి ఇండియగా స్వతంత్రం తర్వాత మన దేశ తొలి న్యాయ శాఖ మంత్రిగా రాజ్యాంగం పరిషత్ ముసాయిదా కమిటీ అధ్యక్షులుగా సేవలందించి 64 సబ్జెక్టుల్లో మాస్టారు, ఆ తరంలో అత్యుత్త విద్యావంతులు అనగారిన వర్గాలకు విద్య, అంటరాని వారికి సమాన హక్కులకు కోసం పోరాటన వ్యక్తిగా దేశంలోనే భారతరత్న అవార్డు పొందిన వ్యక్తిగా అలాగే డాక్టర్ బిరుదులు పొందిన వ్యక్తిగా బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా వెలిసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి జరుపుకోవడం చాలా సంతోషం విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు 87వ వార్డు వైఎస్ఆర్సిపి వార్డు ప్రెసిడెంట్ ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దానప్పలు, 87 వార్డు సెక్రటరీ బోండా గోవిందరాజులు, గాలి ఆనంద్, సబ్బవరపు ఈశ్వరరావు, నర్వ రమణ, ప్రగడ శంకర్రావు, మల్ల సూరిబాబు, పాలిశెట్టి సూరప్పారావు,సాగి సీతారామరాజు, కర్రీ వెంకటేష్, మార్పు గోవిందా బుల్లెట్ రమణ, బోడ్డ తాత, ఎస్ పార్వతి ఎస్ అప్పలనాయుడు, బలిరెడ్డి శ్రీకాంత్, పి రమణమూర్తి పి శ్రీనివాస్, అధిక సంఖ్యలో మహిళలు ప్రజలు పాల్గొన్నారు

## చిత్తూరు జిల్లాలో పరువు హత్య?



చిత్తూరు జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 14 చిత్తూరులో వివాహిత అనుమానాస్పద మృతి చోటు చేసుకుంది. పరువు హత్య కోణంలో పోలీసులు విచారణ సాగిస్తున్నారు. చిత్తూరుకు చెందిన యాస్మిన్ భాను 3 నెలల క్రితం పూతలపట్టు మండలానికి చెందిన సాయి తేజ ను ప్రేమ పెళ్లి చేసుకుంది. యాస్మిన్ భాను, సాయితేజ్ గత ఫిబ్రవరి 9న నెల్లూరు లో పెళ్లి చేసుకున్నారు. అదే నెల 13న తిరుపతి రూరల్ పోలీసులను ప్రేమజంట ఆశ్రయించింది. ఇద్దరూ మేజర్లు కావడంతో యాస్మిన్ భాను తల్లిదండ్రులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. యువతిని సాయితేజ వెంట పంపించారు. ఆదివారం తండ్రికి సీరియస్ గా ఉందని భాను పుట్టింటికి వచ్చింది. కూతుర్ని చూసి ఆవేశానికి గురైన షౌకత్ అలీ ఆమెను తన పరువు తీశావంటూ మందలించా రు. అనంతరం అలీ ఇంటి నుంచి వెళ్లిపోయాడని అందుకే ఆమె ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని యాస్మిన్ తల్లి స్టేట్మెంట్‌లో పేర్కొంది. యువతి మృతిపై భర్త అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. ఉరి వేసుకున్న ఆనవాలు ఇంట్లో లేవంటూ, పైగా ఆస్పత్రి వరకు గోప్యత పాటించారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పైగా యాస్మిన్ తండ్రి, ఆమెను భర్త ఇంటి నుంచి పుట్టింటికి తీసుకెళ్లిన బంధువులు పరారీలో ఉన్నారు. పోలీసుల అదుపులో యాస్మిన్ తల్లి ఉంది. యాస్మిన్ తండ్రి, బంధువుల కోసం పోలీసు లు గాలిస్తున్నారు.

## రామగుండం కేంద్రంగా భూకంప భయాలు ప్రజలను రక్షించేందుకు తగిన చర్యలు - పిట్టా శ్రీనివాసరెడ్డి

**న్యూఢిల్లీ: హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా రామగుండం ప్రాంతాన్ని కేంద్రంగా ఏర్పడుతున్న భూకంప ప్రభావాలను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలను ప్రమాదాల నుంచి కాపాడే చర్యలు వెంటనే చేపట్టాలని సుప్రీం కోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు. భూగర్భ శాస్త్రవేత్తల నివేదికలను ఉదహరిస్తూ, రామగుండం ప్రాంతం భూకంపాలకు గురయ్యే ప్రమాదమున్నదని పేర్కొంటూ, హైదరాబాద్ నుంచి అమరావతి వరకు వ్యాపించే భూకంప తీవ్రత ప్రాంతంలో నివాసం ఉండే ప్రజల భద్రతకు కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం, టి జీ మరియు ఏపీ రాష్ట్ర ప్రభుత్వాలకు, సుప్రీం కోర్టుకు, టీజీ హైకోర్టు మరియు ఏపీ హైకోర్టులకు వేర్వేరు వినతిపత్రాలను పంపినట్లు తెలిపారు.

ఆధ్యాత్మికత, శాస్త్ర విజ్ఞానం సమన్వయం కావాలి:

ఈ భౌగోళిక ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని, అన్ని మతాల పూజారులు, ఆధ్యాత్మిక స్వామీజీలు, శాస్త్రవేత్తల సహకారంతో ప్రత్యేక యజ్ఞాలు, హెూమాలు, పూజలు నిర్వహించి భగవంతుని కృపతో ప్రజలను ఈ ప్రకృతి విపత్తు నుండి రక్షించాల్సిన అవసరం ఉందని పిట్టా శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ అభ్యర్థనను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, టి జి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు.

పర్యావరణ పరిరక్షణ అత్యవసరం:

గతేడాది ములుగు అటవీ ప్రాంతంలో లక్షలాది చెట్లు కూలిపోయిన ఘటనను ఉదహరిస్తూ, ఇది ప్రకృతిపై జరిగిన ఘోరమైన దాడిగా అభివర్ణించారు. వాయువు, నీరు, నిప్పు, భూమి, ఆకాశం వంటి పంచభూతాల సమతుల్యతను కాపాడే బాధ్యత మనందరిదనీ, గోదావరి నదిలో సాగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలు భూకంపాలను ప్రేరేపించగలవని హెచ్చరించారు.

గోదావరి మరియు కృష్ణా నదుల పరివాహక ప్రాంతాల్లో ప్రకృతి సమతుల్యతను కాపాడేందుకు తగిన నియంత్రణ చర్యలు తీసుకోవాలని, నూతన మొక్కలు నాటి అడవులను పరిరక్షించాలన్న విజ్ఞప్తిని చేశారు.

సుప్రీం కోర్టు, హైకోర్టులకు వినతిపత్రాలు:



ఈ సమస్యను అత్యంత కీలకంగా పరిగణిస్తూ, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ లకు వివరంగా వినతిపత్రాలు పంపినట్లు పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రకృతి విపత్తు నుండి ప్రజలను రక్షించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని పునరుద్ఘాటించారు.

## గుజరాత్‌లో రూ.1800 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14**

ఈ ఆపరేషన్ చేపట్టిన గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్, భారత తీర గస్తీ దళం వీటిని స్మగ్లర్లు పారిపోయే ముందు అరేబియా సముద్రంలో పడేసినట్లు తెలిపిన అధికారులు పట్టుబడిన డ్రగ్స్ను మెథాంఫెటమిన్‌గా అనుమానిస్తున్న అధికారులు.

# చీకోటి ప్రవీణపై కేసు నమోదు




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14

బీజేపీ నేత చీకోటి ప్రవీణ్పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల హనుమాన్ జయంతి సందర్భంగా నల్గొండలో నిర్వహించిన శోభాయాత్రలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడినట్లు పలువురు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నల్గొండ వన్టౌన్ పోలీసులు సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు త్వరలోనే ఆయనను అరెస్ట్ చేయనున్నట్లు సమాచారం.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నివాస్ న్యూస్ ప్రతినిధి

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 14 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం పాలైన ఘటన సోమవారం సాయంత్రం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీలో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం రూరల్ మండలం గుదిమల్ల గ్రామానికి చెందిన చెరుకుపల్లి నరసింహారావు (47) ఇటుక బట్టీలో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోజువారీగా తన విధులు ముగించుకుని తన వాహనంపై వెంకటగిరి నుంచి గుడిమల్ల గ్రామానికి బయల్దేరాడు. మార్గమధ్యంలో వాహనం అదుపుతప్పి పడిపోవడంతో నరసింహారావు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే చనిపోయినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న ఖమ్మం రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించారు. మృతుడు కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఎస్ సి వర్గీకరణ రిజర్వేషన్ చట్టం అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14

ఎస్ సివర్గీకరణ రిజర్వేషన్ చట్టం అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కాస్ట్ వర్గీకరణ రిజర్వేషన్ చట్టం 2025ను అధికారికంగా అమలు చేసింది. ఈ చట్టం ద్వారా రాష్ట్రంలోని 56 ఎస్సీ జాతులను మూడుగా వర్గీకరించి, ఉపజాతుల మధ్య న్యాయంగా లబ్ధిదారుల పంపిణీ జరగేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విధంగా ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేసిన దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.

# డోర్నకల్‌కు ఆర్టీసీ బస్సు సర్వీస్ నడపాలని వినతి




నివాస్ న్యూస్ ప్రతినిధి

కారేపల్లి, ఏప్రిల్ 14 : ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ పరిధిలోని కారేపల్లి మండల ప్రజలకు ఉపయోగపడేలా ఇల్లందు-డోర్నకల్ ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను నడపాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కారేపల్లి మండల కార్యదర్శి బి.శివనాయక్ సోమవారం అధికారులను కోరారు. ఇల్లందు బస్ డీపో ఎస్టీఐ సంజురాణిని కలిసి ఈ మేరకు వినతిప్రతం అందజేశారు. ఇల్లందు నుండి వయా కారేపల్లి, గేటుకారేపల్లి, మేకలతండా, దుబ్బతండా, కమలాపురం మీదుగా ఆర్టీసీ సర్వీస్ నడపాలని, దీని ద్వారా ఆదాయంతో పాటు మండల వాసులకు రవాణా సౌకర్యం మెరుగవుతుందని వినతిపత్రంలో కోరారు. దీనిపై ఆర్టీసీ అధికారులు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

# అంబేద్కర్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఫండ్ మళ్లీ ప్రవేశపెట్టబడుతుంది

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 14

లక్ష్యం: ఎస్సీ విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించడం మరిన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు స్థాపించడానికి సిద్ధంగా ఉన్నాం మునుపటి ప్రభుత్వం అమరావతిని ధ్వంసం చేసింది, మేము దాన్ని పునర్నిర్మిస్తున్నాం అంబేద్కర్ దళితుల కోసం పోరాడిన యోధుడు అంబేద్కర్ స్ఫూర్తితో టీడీపీ దళితుల అభివృద్ధికి కట్టుబడి ఉంది సీఎం చంద్రబాబు నాయుడు అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు తాడికొండ నియోజకవర్గంలోని పొన్నెకల్లు గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించారు సీఎం ఓవర్సీస్ ఎడ్యుకేషన్ స్కీమ్ లబ్ధిదారులతో వర్చువల్‌గా మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దళితుల కోసం నిరంతరం పోరాడిన యోధుడు అని, ఆయన సిద్ధాంతాలకు స్ఫూర్తిగా, కూటమి ప్రభుత్వం దళితుల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. ఎస్సీ విద్యార్థులు విదేశాల్లో విద్యను కొనసాగించేందుకు అవకాశం కల్పించే అంబేద్కర్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ స్కీమ్‌ను మళ్లీ ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు.




# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి

గణపవరం : బడుగు బలహీనుల అభివృద్ధికి కృషి చేసిన అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉంగుటూరు మాజీ శాసన సభ్యులు వైఎస్సార్ నాయకులు పుప్పాల శ్రీనివాస్ రావు(వాసుబాబు) అన్నారు. అంబెద్కర్ జయంతి సందర్భంగా సోమవారం స్తానిక దళిత పేటలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగుల జీవితాలు మార్చడానికీ అంబేద్కర్ చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్సంమని అన్నారు. ఆయన



రచించిన రాజ్యాంగం నేటి పాలకులుఅమలు చేసి బడుగు బలహినుల అబివ్రుద్ధికి క్రుషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచి మూరా అలంకారం వైసిపి మండల అద్యక్షులు దండురాము శెట్టి రాజు రోంగలశ్రీను మండలంలో వైఎస్సార్ నాయకులు పాల్గొన్నారు.

# అలాంటి వారికే అవకాశాలు ఎక్కువంటున్న నిధి అగర్వాల్..!




స్లో అండ్ స్టడీ విన్స్ ద రేస్ అనే ఫార్ములాతో వస్తున్న అవకాశాలను చేసుకుంటూ వెళ్తుంది ఉత్తరాధి భామ నిధి అగర్వాల్. అక్కినేని బ్రదర్స్ నాగ చైతన్య అఖిల్ ఇద్దరితో సినిమాలు చేసిన నిధి అగర్వాల్ ఆ సినిమాలు నిరాశపరచడంతో కెరియర్ రిస్క్ లో పడ్డది. ఆ టైం లోనే పూరీ జగన్నాథ్ ఇస్మార్ట్ శంకర్ అమ్మడికి మంచి బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమాలో మరో హీరోయిన్ నభా నటేష్ ఉన్నా కూడా నిధి గ్లామర్ షోకి ఎక్కువ మార్కులే పడ్డాయి. ఆ సినిమాతో కెరియర్ జోష్ వచ్చినా ఆ తర్వాత మళ్లీ యదావిధిగానే ఆఫర్లు లేకుండాపోయాయి. ఇక ఖాళీగా ఎందుకని గల్లా అశోక్ తొలిపరిచయంగా చేసిన హీరో సినిమాలో నటించింది నిధి అగర్వాల్. ఈ గ్యాప్ లో కోలీవుడ్ షిఫ్ట్ అయిన అమ్మడు అక్కడ జయం రవి శింబు లాంటి స్టార్ హీరోలతో నటించి క్రేజ్ తెచ్చుకుంది. తెలుగులో కన్నా తమిళంలో ఎక్కువ పాపులర్ అయ్యింది నిధి అగర్వాల్. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తన సినీ జర్నీపై స్పందిస్తూ.. సినిమాల్లో 20 శాతం నటనకు 80 శాతం అందానికి ప్రాముఖ్యత ఉంటుందని చెప్పింది. కేవలం టాలెంట్ ఉంటేనే ఛాన్సులు వస్తాయంటే తాను ఒప్పుకోను..

# సెకండ్ ఇన్నింగ్స్ కి రెడీ అంటున్న ముద్దుగుమ్మ..!

బెంగళూరు భామ ప్రణీత నటించిన తక్కువ సినిమాలతోనే తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. స్టార్ హీరోయిన్ క్రేజ్ తెచ్చుకోకపోయినా సరే ప్రణీత అంటే ఇష్టపడే ప్రేక్షకులు కూడా ఉన్నారని చెప్పొచ్చు. కన్నడంలో పోకిరి రీమేక్ సినిమాతో తెరంగేట్రం చేసిన ప్రణీత తెలుగులో కూడా సినిమాలు చేసింది. యువ హీరోలు తనీష్ రామ్ సినిమాల్లో నటించిన ప్రణీత సుభాష్ పవన్ కళ్యాణ్ అత్తారింటికి దారేది సినిమాలో కూడా నటించి మెప్పించింది. ఓ పక్క సినిమాలు చేస్తూనే సడెన్ గా అమ్మడు పెళ్లి చేసుకుని షాక్ ఇచ్చింది. బిజినెస్ మెన్ నితిన్ రాజ్ తో ప్రణీత పెళ్లి అందరిని సర్ ప్రైజ్ చేసింది. ప్రణీతకి అప్పుడే పెళ్లి చేసుకోవాలనే ఆలోచన లేకపోయినా నితిన్ రాజ్ పెళ్లి ప్రపోజల్ తెచ్చే సరికి ఆవెం కాదనలేకపోయిందట. ఈ జూన్ లో ఒక బేబీకి కూడా జన్మనిచ్చింది ప్రణీత. ఆఫ్టర్ మ్యారేజ్ సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చిన ప్రణీత కరోనా లాక్ డౌన్ టైం లో తన సోషల్ యాక్టివిటీస్ తో ప్రేక్షకులను అలరించింది. తనవంతు సాయంగా కొవిడ్ లాక్ డౌన్ టైం లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసింది ప్రణీత. ఇక ఇప్పుడు ప్రణీత మళ్లీ సినిమాలు చేసేందుకు రెడీ అంటుంది. సెకండ్ ఇన్నింగ్స్ గురించి మాట్లాడుతూ




ఒక మదర్ గా నా కర్తవ్యాన్ని పూర్తి చేశాను.. ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాను అంటూ చెప్పింది. పాపని పుట్టగానే నీ కర్తవ్యం పూర్తయిందా అంటూ ప్రణీత మీద నెటిజెన్లు కామెంట్ చేస్తున్నారు. అయితే భర్త ఎంత బిజినెస్ మెన్ అయినా కూడా తనకంటూ ఒక జాబ్ రోల్ ఉండాలని మళ్లీ తనకు ఇంత క్రేజ్ తెచ్చిన సినిమాల పైనే ఫోకస్ చేయాలని చూస్తుంది ప్రణీత. అందుకే తన ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ అలరిస్తుంది. ఈమధ్యనే మళ్లీ తన హాట్ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది ప్రణీత.

# ఎన్టీఆరా.. మజాకా.. జపాన్ భాషలో రప్ఫాడించాడు..!

మెగా పవర్ స్టార్ రాంచరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కాంబినేషన్లో తెరకెక్కిన మూవీ 'ఆర్ఆర్ఆర్ (రౌద్రం రణం రుధిరం). మెగా నందమూరి అభిమానులతోపాటు యావత్ ఇండియన్ ప్రేక్షకులను 'ఆర్ఆర్ఆర్' మూవీ ఓ రేంజులో ఆకట్టుకుంది. విడుదలకు ముందు నుంచి ఈ సినిమాపై భారీ అంచనాలను పెంచిన రాజమౌళి అందుకు తగ్గట్టుగానే 'ఆర్ఆర్ఆర్'ను తెరకెక్కింది. 'అల్లూరి'గా రాంచరణ్ కొమురంభీంగా రాంచరణ్ సీతగా అలియాభట్ బ్రిటిష్ ప్రిన్సెస్ గా ఓలివియాలు నటించారు. బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ వెటరన్ బ్యూటీ శ్రియ శరణ్ సముద్రఖని తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను నెలకొల్పి నిర్మాతలకు కాసులవర్షం కురిపించింది. తాజాగా ఈ మూవీని జపాన్ భాషలోనూ విడుదల చేస్తున్నారు. ఈక్రమంలోనే 'ఆర్ఆర్ఆర్' బృందం జపాన్ రాజధాని టోక్యోలో పర్యటిస్తోంది. ఉదయం నుంచే రాంచరణ్ ఉపాసన ఎన్టీఆర్ ప్రణతి రాజమౌళి రమ తదితరులు 'ఆర్ఆర్ఆర్' ప్రమోషన్స్ ను ఓ రేంజులో చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు వీడియోలు నెట్టింట్లో వైరల్ గా మారాయి. కొద్దిసేపటి క్రితమే 'ఆర్ఆర్ఆర్' బృందం టోక్యో వీధుల్లో 'దోస్తీ' పాటకు సందడి చేస్తూ రోడ్డును దాటారు. ఈ వీడియోను ఎన్టీఆర్ రాంచరణ్ పోస్టు చేయగా వైరల్ అయింది. అయితే తాజాగా ఎన్టీఆర్ అభిమానులు మరో వీడియోను నెట్టింట్లో వైరల్ చేస్తున్నారు. ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా టోక్యోలో 'ఆర్ఆర్ఆర్' టీం మీడియా ప్రెస్ మీట్ నిర్వహించింది. అయితే ఎన్టీఆర్ ఎవరూ ఊహించని విధంగా జపాన్ భాషలో మాట్లాడి అక్కడి వారిని ఆకట్టుకున్నాడు. జపాన్ భాషలో అభిమానులను పలకరించడంతోపాటు వారిని ఉత్తేజపరిచాడు. సుమారు 70 సెకన్ల నిడివితో ఉన్న ఈ వీడియో ఎన్టీఆర్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.

నివాస్ న్యూస్ సినిమా

# బ్యూటీ విత్ టాలెంట్.. లైగర్ భామ షైనింగ్..



బాలీవుడ్ అందాల భామ అనన్యా పాండే ఇటీవలే రౌడీ బోయ్ విజయ్ దేవరకొండతో లైగర్ సినిమాలో నటించింది. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఆ సినిమా పాన్ ఇండియా రిలీజైంది. సినిమా అంచనాలకు తగినట్టుగా లేకపోవడంతో బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకున్న అనన్యా పాండే కూడా సినిమా రిజల్ట్ తో డీలా పడ్డది. లైగర్ తో సౌత్ లో సత్తా చాటాలని అనుకున్న అమ్మడికి సినిమా ఫెయిల్యూర్ షాక్ ఇచ్చింది. అంతేకాదు లైగర్ హిట్ కొడితే తెలుగులో వరుస సినిమాలు చేయాలని అనుకున్న ఆలోచనలకు బ్రేక్ పడేలా చేసింది. స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 సినిమాతో సిల్వర్ స్క్రీన్ కి ఎంట్రీ ఇచ్చిన అనన్యా పాండే చేసిన మూడు నాలుగు సినిమాలకే బ్యూటీ విత్ టాలెంట్ అనిపించుకుంది. లైగర్ సూపర్ హిట్ అయితే ఎలా ఉండేదో కానీ ఆ సినిమా ఫ్లాప్ అవడం అమ్మడికి తెలుగులో మరో ఛాన్స్ రాకుండా చేసింది. ప్రస్తుతం బాలీవుడ్ లో కో గయే హమ్ కహన్ డ్రీం గర్ల్ 2 సినిమాల్లో నటిస్తుంది అనన్యా పాండే. సినిమాలే కాదు వెబ్ సీరీస్ లకు అమ్మడు ఓకే అనేస్తుంది. గెహ్రాయాన్ వెబ్ సీరీస్ లో దీపికా పదుకొనేకి పోటీగా అనన్యా పాండే నటనతోనూ అందంతోనూ మెప్పించింది. సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో కూడా ఫ్యాన్స్ ని ఆకట్టుకుంటుంది